# ప్రవచనములోని రాజ్యము ఒక వాస్తవమాయెను

ఇశ్రాయేలు జనాంగములో తన రాజ్యము ఒక కుటుంబమువలె పనిచేయ వలెనని దేవుడు కోరెను. కాని, ఇశ్రాయేలీయులు ఆత్మ సంబంధులైన ప్రజలు కానందున అది ఆలాగు సంభవించి యుండలేదు. వారు దేవుని యందు విశ్వాసము కలిగిన వారైన యెడల, మోషే ధర్మశాస్త్రముగాని లేవీ యాజకత్వముగాని మానవ పరిపాలనగాని ఉండెడివికావు. ఇశ్రాయేలీయులు యుద్ధములో ఎన్నడును అపజయము పొందియుండెడివారు కారు. అందువలన మెస్సీయ వచ్చునంతవరకును వారు చెక్కు చెదరని (intact) రాజ్యముగానే కొనసాగి యుండెడివారు. అదంతయు సంభవించన ప్పటికిని మెస్సీయ వచ్చియుండెను. మరియు తనయందు విశ్వాసము గలవారియందు దేవుడు తన ఉద్దేశ్యములను నెరవేర్చుకొనుటయు, నెరవేర్చుకొను చుండటయు జరిగినది. అపొస్తలుడైన పౌలు చెప్పిన ప్రకారము ఇశ్రాయేలీయుల బహుమానములు శిక్ష అనువాటికి సంబంధించిన చరిత్ర మనకు నేడు దృష్టాంత మాయెను.

> *అయితే వారిలో ఎక్కువమంది దేవునికిష్టులుగా ఉండకపోయిరి గనుక అరణ్యములో సంహరింపబడిరి. వారు ఆశించిన ప్రకారము మనము చెడ్డవాటిని ఆశించకుండునట్లు ఈ సంగతులు మనకు దృష్టాంతములుగా ఉన్నవి.* *1 కొరింథీ. 10:5,6*

కుటుంబము వలె పనిచేయుచున్న యొక రాజ్యమును నేడు దేవుడు కలిగి యున్నాడు. క్రీస్తు సంఘము, జ్యేష్టుల సంఘము, క్రీస్తు శరీరము, దేవుని ఇశ్రాయేలు క్రీస్తునందున్న దేవుని సంఘము అని అది గుర్తింపబడి యున్నది (రోమా 16:16;గలతీ. 6:16; ఎఫెసీ 1:22,23; 1 థెస్స. 2:14; హెబ్రీ. 12:22, 24). పలాన అని అని సొంత పేర్లను సూచించు పలకలు (boards) పెట్టుకొనుటకు అవి సంజ్ఞా విశేషములు (proper nouns) - వ్యక్తులు, వస్తువులు మొ॥కి చెందిన పేర్లు కావు. అవన్నీ భూమిపై ఇంకా జీవిస్తున్న దేవుని మరియు క్రీస్తు యొక్క రాజ్య సభ్యులను గూర్చి వివరించు సందర్భములో వాడబడినవి (ఎఫెసీ. 5:5). అయినప్పటికిని, దేవుని రాజ్య కుటుంబము దాని శాశ్వత స్థితిలో నుండుటకు ముందు ఇంకను ఒక మార్పు (transition) సంభ వింపవలసియున్నది. సంఘ సభ్యులందరు చనిపోయి పునరుత్థానము పొందవలెను లేదా మార్పు చెందవలెను (1 కొరింథీ. 15:50-53). ఆలాగుననే, రాజ్యములోనున్న దుష్టులు, ఆటంకములగువారు తీసివేయబడునట్లు ఈనాటి రాజ్య పౌరులు తీర్పు పొందవలెను (మత్తయి 13:39-41). ఎప్పుడు ఈ సంగతులు సంపూర్ణములగునో యని మరియు యేసుక్రీస్తు యొక్క రాకడ కొరకు మనము ఎదురు చూచుచున్నాము. క్రీస్తు ప్రత్యక్షత మీదనే మన నిరీక్షణ నిలుపు కొనవలెనని అపొస్తలుడైన పేతురు హెచ్చరించుచున్నాడు.

> *కాబట్టి మీ మనస్సు అను నడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధి గలవారై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు తేబడు కృప విషయమై సంపూర్ణ నిరీక్షణ కలిగియుండుడి.* *1 పేతురు 1:13*

దేవుని రాజ్యమును గూర్చిన ఈ పాఠ్యక్రమములో నాల్గవ భాగమందు క్రీస్తును రాజుగా కలిగియుండు రాజ్యమును గూర్చిన పాత నిబంధన ప్రవచనములను మనము పరిశోధింతుము (investigate). భౌతికమైన ఇశ్రాయేలును గూర్చిన వృత్తాంతమునే వెంబడించుచు, సమస్త జనాంగముల విషయమైన దేవుని సంకల్పములో ఇశ్రాయే లీయుల పాత్రను పరిశీలించుదము. ఆత్మ సంబంధమైన ఇశ్రాయేలు క్రీస్తుసంఘముగా తయారవుట (emerge) మనము చూచెదము. ఆత్మ సంబంధమైన ఇశ్రాయేలు క్రీస్తుసంఘము. కావున, వారు దేవుని రాజ్యపౌరులుగా కొనసాగు దురు. క్రీస్తు మొదటి రాకను గూర్చిన అనేక ప్రవచనములను పరిశీలించి, అవి మన కన్నుల ముందే నెర వేరుట మనము చూతుము. **మానవునివలె మెస్సీయ లోకము అను పరిధిలోనికి ప్రవేశించుట కూడ మనము గమనించుదము** (watch). మరియు క్రీస్తు, జీవ నియమమును గూర్చియు, తన తండ్రియొక్క రాజ్య భవిష్యత్తును గూర్చియు చెప్పు చుండగ విను భాగ్యమును కలిగి యుందము. భూమి పై గాక పరలోకమందుండి కూడ ఆయన సాగించు తన ఏలుబడి కొరకైన అన్ని విషయములను ఆయన సిద్ధము చేయుట మనము చూచెదము.

చివరిగా, దేవుని కుమారుని చంపుటవలన భౌతికమైన ఇశ్రాయేలు ఒక క్రొత్త నీచత్వానికి (a new low) దిగుట భయకంపితులమై (horror) గమనించుదము. ఈ భాగములో మన చివరిపఠనము భూమిపై యేసుయొక్క మొదటి రాకకు సంబంధించిన ప్రవచనములన్నింటియొక్క నెరవేర్పును చూపించును. అలాగే, జనాంగములన్నింటిలోనుండి వచ్చిన పౌరులతో కూడినదై, ప్రపంచ వ్యాప్తమైన యొక కుటుంబముగా పనిచేయు దేవుని రాజ్యముపై రాజుగా యేసు క్రీస్తు పరిపాలన ప్రారంభించుట మనము చూడగలము. అబ్రాహాము కీయబడిన వాగ్దానములన్నియు నెరవేర్చబడినవి (రోమా. 4:17).